భూ భారతితో సమస్యలు పరిష్కారం

● అడిషనల్ కలెక్టర్ అమరేందర్



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అమరేందర్

కల్వకుర్తి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూ భారతి పోర్టల్ రూపొందించిందని అడిషనల్ కలెక్టర్ అమరేందర్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గతంలో సరైన రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాదా బైనామా లావాదేవీలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. అర్హులైన వారు నిర్దేశిత ప్రక్రియ ద్వారా తమ సాదాబైనామలను క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. వారసత్వ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. తహసీల్దార్ స్థాయిలో భూ సమస్యకు పరిష్కారం లభించని పక్షంలో బాధితులు ఆర్డీఓ, కలెక్టర్ లేదా సీసీఎల్‌లకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరింత పారదర్శకత, కచ్చితత్వం కోసం ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. భవిష్యత్‌లో భూ సరిహద్దులు, యజమానికి సంబంధించిన వివాదాలు తలెత్తే అవకాశాలు లేకుండా భూభారతి ఉంటుందన్నారు. భూ భారతిపై ఎవరికి ఎలాంటి అపోహలు లేకుండా చూస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీనునాయక్, ఎంపీడీఓ వెంకటరాములు, మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయకుమార్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కొండల్, భూపాల్ రెడ్డి, షానవాస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అభ్యంతరం

భూభారతి పోర్టల్‌పై అవగాహన సదస్సులో అధికార పార్టీ నాయకులను వేదికపైకి పిలవడంపై బీజేపీ నాయకులు అభ్యంతర వ్యక్తం చేశారు. దీంతో కొద్ది సేపు అందరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి

వెల్దండ: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అమరేందర్ పేర్కొన్నారు. వెల్దండలోని రైతు వేదికలో భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూతన రెవెన్యూ చట్టాలను రైతులకు వివరించారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు, భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణ అవకాశం కల్పించిందన్నారు. పెండింగ్‌లో సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం చేసుకోవచ్చన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, పట్టాదారుల పాస్‌పుస్తకాల సవరణ, మ్యాప్ పొందే విధంగా తదితర విషయాలు, రైతులకు అనుగుణంగా భూ భారతి ఉందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనువాస్, తహసీల్దార్ కార్తీక్‌కుమార్, డీటీ రవికుమార్, ఏఓ శోభారాణి, నాయకులు భూపతిరెడ్డి, మోతిలాల్‌నాయక్, సంజీవ్‌కుమార్, పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడు, పుల్లయ్య, ఎర్రశ్రీను ముదిరాజ్, ఎంపీఓ లక్ష్మణ్, భారతమ్మ ఉన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



అకునెల్లికుదురులో సర్వేలో పాల్గొన్న అధికారులు

తాడూరు/లింగాల/పెంట్లవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఏఓ సందీప్‌కుమార్, ఎంపీఓ నర్సింహులు ఆధ్వర్యంలో శనివారం అకునెల్లికుదురు, నాగదేవపల్లి, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల రీ సర్వే కొనసాగుతోంది. మూడు టీంల అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేవిధంగా సర్వే పక్కగా నిర్వహించాలన్నారు.

● లింగాల మండలంలోని లింగాల, మగ్దూంపూర్ గ్రామాలలో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే నిర్వహించారు. ఇంతకు ముందు ఇందిరమ్మ కమిటీలు రూపొందించిన జాబితా ఆధారంగా అధికారుల బృందం ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఎంపీఓ సురేందర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సిబ్బంది శ్రీశైలం, బాలు, శేషు, తదితరులు పాల్గొన్నారు.

● పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్టలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంచాయతీరాజ్ ఏఈ వెంకటేష్, పంచాయతీ సెక్రటరీ వివరాలు తెలుసుకున్నారు.

● కోడేరు మండలంలోని రాజాపూర్‌లో మండల వ్యవసాయాధికారి నాగజ్యోతి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి విష్ణు, బుచ్చిరెడ్డి, కురుమూర్తి, కాశీం, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించడమే లక్ష్యం



కల్వకుర్తి రూరల్/వెల్దండ: సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందేలా చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురంలో రాజ్యాంగ పరిరక్షణ, మహాత్ముని శాంతి సందేశాన్ని పాదయాత్ర ద్వారా గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్, జైపాల్ రెడ్డి, ఇస్తారి, వెంకటేశ్వర్లు, సంతోష్, వంశీ, సుదర్శన్, ఐలేన్, శంకర్ పాల్గొన్నారు.

● వెల్దండ మండలంలోని అజిలాపూర్, కుందారంతండాలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి సీఎం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ ఉన్నారు.

నేడు బీసీ రిజర్వేషన్ సాధన సమితి సమావేశం

కొల్లాపూర్: కొల్లాపూర్‌లోని గంగమ్మ గుడిలో ఆదివారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు దాసరి అజయ్‌కుమార్ యాదవ్, శివార్చక విజయ్‌కుమార్, పెబ్బేటి మల్లికార్జున్, మేకల శివశంకర్‌యాదవ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి బీసీ నాయకులు హాజరుకావాలని వారు కోరారు. బీసీల హక్కులు, రిజర్వేషన్ల సాధనతో పాటు పలు అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

మహేంద్రనాథ్ పురస్కారాలు అందజేత

నాగర్‌కర్నూల్ రూరల్: పీఏసీఎస్ సమావేశ మందిరంలో ఆదివారం స్వర్గీయ మహేంద్రనాథ్ పురస్కారాలను అర్హులైన విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఐక్యత సమాజ సంస్థ అధ్యక్షులు నరసింహ, బాగవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహేంద్రనాథ్ కుమారుడు కర్ణాటక మాజీ డీజీపీ రవీంద్రనాథ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో గ్రామీణ యువతను ప్రోత్సహించడంలో భాగంగా పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విద్యావంతులు, మేధావులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనం ఢీ: వ్యక్తికి గాయాలు

చారకొండ: ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి బలమైన గాయాలైన ఘటన శనివారం మండలంలోని మర్రిపల్లిలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. మర్రిపల్లి గ్రామానికి చెందిన మెర్గు వెంకట్‌రెడ్డి తెల్లవారు జామున మర్రిపల్లి నుంచి మండల కేంద్రం వరకు బైపాస్ నిర్మాణ రోడ్డులో వాకింగ్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో వెంకట్ రెడ్డి కాళ్లకు, తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108లో చారకొండ మండల కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ధాన్యం లారీ బోల్తా

తాడూరు: మండలంలోని సిర్సవాడ నుంచి పాపగల్ రహదారిలో జడ్చర్ల వెళ్లాల్సిన ధాన్యం లారీ శుక్రవారం అర్ధరాత్రి పాపగల్ పశువైద్యశాల ఉపకేంద్రం వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో మక్కజొన్నలు రోడ్డుపాలయ్యాయి. రోడ్డు మలుపులు ఉండడం వల్ల అర్ధరాత్రి అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

హత్య కేసులో నిందితుడికి రిమాండ్

తాడూరు: ఓ హత్య కేసులో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు. తాడూరు మండలం ఐతోల్‌కు చెందిన జక్కా పర్వతాలు (55) జక్క తిరుపతయ్య(40)కు కొంతకాలంగా భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పర్వతాలు ప్రతిరోజు తన పొలంలో కట్టేసిన పశువులను.. తిరుపతయ్య వెళ్లి వదిలేస్తుండడంతో ఆ పశువులు పక్క పొలాలను పాడు చేశాయి. దీంతో ఫిబ్రవరి 23వ తిరుపతయ్యను గ్రామంలో బస్టాండ్ వద్ద కర్రతో చితకబాదాడు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 28న తెల్లవారు జామున అనుమానాస్పదంగా మృతి చెందాడు. భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించామని ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు. విచారణ అనంతరం హత్యగా తేలడంతో పర్వతాలును అదుపులోకి తీసుకొని శనివారం రిమాండ్‌కు తరలించారు.

నాణ్యమైన విత్తనాలు, మందులు అమ్మాలి



డీలర్లతో మాట్లాడుతున్న ఏఓ నర్మద

తెలకపల్లి: నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు మాత్రమే అమ్మాలని మండల వ్యవసాయ అధికారి నర్మద అన్నారు. శనివారం మండలంలోని దాసుపల్లి రైతు వేదికలో ఫర్టిలైజర్ డీలర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ నర్మద మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నాణ్యమైనవి మాత్రమే విక్రయించాలని సూచించారు. డీలర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. బిల్లు బుక్కులు, వాటి సంబంధించిన పత్రాలు ఉండాలని డీలర్లకు సూచించారు. పురుగు మందులు అమ్మేటప్పుడు రశీదు ఇవ్వాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్‌కుమార్, రమేష్ రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

చిన్నారుల్లో క్షయ లక్షణాలను గుర్తించాలి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ క్రైం: పిల్లల్లో ప్రాథమిక స్థాయిలో క్షయ వ్యాధిని గుర్తించకపోవడం వల్ల వారిలో క్షయ వ్యాధి తీవ్రతరం అవుతోందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల్లో క్షయవ్యాధి గుర్తించడం, చికిత్సపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమాన్ని వైద్య,ఆరోగ్య శాఖ, టీబీ అలర్ట్ ఇండియా ఎన్జీఓలు సంయుక్తంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు చిన్నపిల్లల వైద్య నిపుణులకు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు, సీడీపీఓలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్‌లకు, ఆర్‌బీఎస్‌కే వైద్యులకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ 15 ఏళ్లలోపు పిల్లల్లో క్షయవ్యాధి గుర్తించడం లేదని, క్షయ వ్యాధి కేసులలో 11 నుంచి 13 శాతం పిల్లలు క్షయ వ్యాధిగ్రస్తులు ఉండాలన్నారు. ప్రస్తుతం నాలుగు శాతం మాత్రమే చిన్నారుల క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారని, పిల్లలలో జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మెడ ప్రాంతంలో సోష రస గ్రంథులు పెద్దగా అవ్వడం తదితర లక్షణాలు కనిపిస్తే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి పంపించి చికిత్స అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు చిన్నారుల్లో క్షయ వ్యాధిని గుర్తించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు పూర్తి కాలం చికిత్స తీసుకునేలా చూడాలన్నారు. అనంతరం టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ లెవెల్ మేనేజర్ హబ్సి పీపీటీ ద్వారా పిల్లలు క్షయ వ్యాధిని గుర్తించే పరీక్షలు, చేయవల్సిన కళ్లే పరీక్షలు, చికిత్స విధానం గురించి తెలిపారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ దమయంతి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ కృష్ణమోహన్, టీబీ అలర్ట్ ఇండియా ప్రతినిధులు రాఘవేందర్, నాయుడు, డీపీఓ రేణయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ వెంకటరాములు

కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాల గ్రామం లోని గ్రామ పంచాయతీలో శనివారం ఎంపీడీఓ వెంకటరాములు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించారు. బేస్మెంట్ నిర్మాణానికి లక్ష రూపాయలు, గోడలు కట్టుకుంటే మరో రూ.లక్ష, స్లాబ్ వరకు రెండు రూ.లక్షలు, మొత్తం రూ.5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు మరో రూ.లక్ష అదనంగా ప్రభుత్వం ఇవ్వడానికి నిర్ణయించిందన్నారు. గ్రామంలో 65 మంది దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఎంపీడీఓ వెంకటరమణ పరిశీలించారు. కార్యక్రమంలో విజయభాస్కర్, ఫిరోజ్ ఖాన్, రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన కోదండరాముడి బ్రహ్మోత్సవాలు



ఉత్సవ విగ్రహాలకు మంగళహారతులు ఇస్తున్న మహిళలు

లింగాల: మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో 20 రోజులుగా కొనసాగిన బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. శుక్రవారం రాత్రి పొన్న సేవను ఘనంగా నిర్వహించారు. పల్లకీలో పొన్న చెట్టు కొమ్మను ఉంచి దాని కింద సీతారామచంద్ర స్వామి సమేత లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను బ్యాండ్ మేళాలు, భజన కీర్తనలతో పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామాచారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏకరూప కుట్టేందుకు అందజేత



పెద్దకొత్తపల్లి: మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గ్రూప్ వారికి శనివారం అందించారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట సామగ్రిని మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్ని పాఠశాలలకు పంపిణీ చేశారు. ఇందులో పాల్గొన్న వారు కంప్యూటర్ ఆపరేటర్ శివలింగం, మండల ఏపీఎం అరుణ, సంఘాల మహిళలు, మండల ఎంఐఎస్ కో ఆర్డినేటర్ స్వామి, సీఆర్పీలు ఈశ్వర్, రాము, మురళి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



వెల్దండ/పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ పేదలు సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెంట్లవెల్లి: మండలంలోని కొండూరులో అనారోగ్యంతో వల్ల ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి అపన్నహస్తంలా ఉపయోగపడుతోందని మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ తెలిపారు. శనివారం సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

వరి ధాన్యానికి గిట్టుబాటు ధర



ఉప్పునుంతల: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలుకు రూ.500లు బోనస్‌ను పొందాలని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత సూచించారు. శనివారం మండలంలోని మామిళ్లపల్లి, పెద్దాపూర్, కాంసానిపల్లి, తాడూరు, పెనిమిళ్ల గ్రామాల్లో ఐకేపీ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మామిళ్లపల్లి దేవాలయం చైర్మన్ నర్సింహారావు, ఐకేపీ ఏపీఎం తిర్పతయ్య, ఏఓ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి



మాట్లాడుతున్న ఆర్.శ్రీనివాసులు

కొల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆశా వర్కర్లతో ఆయన సమావేశమయ్యారు. మే 20న చేపట్టనున్న దేశవ్యాప్త గ్రామీణ బంద్ కార్యక్రమంపై చర్చించారు. గ్రామీణ బంద్‌లో ప్రతి కార్మికుడు పాల్గొనాలని ఆయన సూచించారు. గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లు అమలుచేయడం కార్మికుల హక్కులను హరించడమే అన్నారు. కేంద్రం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, ఐకేపీ ఏఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్, కార్మిక సంఘాల నాయకులు మల్లేష్, శ్రీదేవి, వెంకటరమణ, శివవర్మ, సలీం, బాలస్వామి, రాణి, కరుణ, తదితరులు ఉన్నారు.

పహల్గాం మృతులకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

కల్వకుర్తి రూరల్: కశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతులకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, పట్టణ అధ్యక్షుడు భావండ్ల మధు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పాలమూరు చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం ఎదుట మౌనం పాటించి నివాళులర్పించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సూర్య ప్రకాష్ రావు, జనార్దన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, భగత్ సింగ్, శ్రీధర్, షాహెద్, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు'



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం అచ్చంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాలు ఎగురవేసేందుకు దిమ్మెలు కడుతుంటే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పోలీసులు బీఆర్‌ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అధికారం శాశ్వతం కాదని, ఎప్పుడూ ఒకేలా ఉండదన్నారు. వరంగల్ సభకు జనం వారంత ట వారే వస్తున్నారని, ఎక్కువ మంది వచ్చే ప్రయత్నం చేయొద్దని, రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలోనూ కేసీఆర్ సభ ఉంటుందన్నారు. ప్రభుత్వాలు ఎవరొచ్చిన అధికారులు ఒకేలా ఉండాలని హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, రవీందర్‌రెడ్డి, నర్సయ్యయాదవ్, హన్మంతురెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి

ఉప్పునుంతల/లింగాల: రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఉప్పునుంతల మండలంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఇసుక ట్రాక్టర్ల పత్రాలను పరిశీలించారు. లింగాల మండలంలో ని చెన్నంపల్లి, పద్మన్నపల్లి గ్రామాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్‌ఐ వెంకటేష్‌గౌడు సైబర్ నేరాలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


నెంబర్‌ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేస్తాం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో సీఐ మహేష్, ఎస్‌ఐ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో పలు వాహనాలు తనిఖీ చేసి నెంబర్‌ప్లేట్ లేని వాహనదారులను హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ద్విచక్రవాహనదారులు, కార్లు, ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా వాడాలని లేదంటే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్‌ఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

లింగాల: మండల కేంద్రంలో గ్రామదేవత రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రేణుక ఎల్లమ్మను ప్రతిష్ఠించి వారంరోజులు మహోత్సవాన్ని శక్తి పూజారి చంద్రకంటి బైండ్ల గిరి ఆధ్వర్యంలో పూజలు కొనసాగనున్నాయి. మంగళవారం ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



తాడూరు: మండలంలోని ఐతోల్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో క్లాస్‌మేట్ క్లబ్ దాతల సహకారంతో చలివేంద్రం ప్రారంభించినట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. చలివేంద్రాన్ని ప్రారంభించినందుకు హెచ్‌ఎం క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



కల్వకుర్తిలో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేస్తున్న గోవర్ధన్

కల్వకుర్తి రూరల్: బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ జెండాలను మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో ఎగురవేశారు. మండలంలోని వేపూరు గ్రామంలో గోవర్ధన్ జెండా ఎగుర వేశారు. రజతోత్సవ వేడుకలకు వరంగల్‌కు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని సత్యం, గోవర్ధన్ పిలుపునిచ్చారు.

చారకొండ: వరంగల్‌లో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలాలని బీఆర్‌ఎస్ మండల నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ కలమందల జగపతి అన్నారు. మండలంలోని జూపల్లిలో వారు విలేకర్లతో మాట్లాడారు. సమావేశంలో రియాజ్, కృష్ణయ్య, రుక్కుల్, మల్లేష్ మహేష్, ప్రశాంత్ ఉన్నారు.

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకలు పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించాలని మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఉదయం 8గంటల వరకు అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించుకోవాలన్నారు. అనంతరం వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ వేడుకలకు భారీగా తరలివెళ్లాలన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ వెంకటయ్యగౌడు, మధుసూదన్‌రెడ్డి, అనిల్, లింగంముదిరాజ్, ఆనంద్‌కుమార్, యాదగిరి, సింగల్‌విండో డైరెక్టర్లు నాగులునాయక్, శేఖర్‌ముదిరాజ్, భీమయ్యగౌడు, శేఖర్, ప్రసాద్ ఉన్నారు.

ఉగ్రవాదంపై సమైక్యంగా పోరాడుదాం



అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్: దేశంలో ఉగ్రవాదం అంతం చేసేందుకు సమైక్యంగా పోరాడుదాం అని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వార్ల వెంకటయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కశ్మీర్ పహల్గాంలో తీవ్రవాదుల చేతిలో బలైన భారత టూరిస్టుల మారణకాండకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వైఫల్యం కారణంగానే దేశంలో తీవ్రవాదులు పెచ్చరిల్లి పోతున్నారని, వారిని కట్టడి చేయడంలో దేశ ప్రధాని, హోం మంత్రి విఫలమయ్యారన్నారు. బీజేపీ పాలనలోనే తీవ్రవాద దాడులు మరింత పెరిగాయన్నారు. కార్యక్రమంలో కేశవులుగౌడ్, జిల్లా సమితి సభ్యులు క్రిష్టాజి, లక్ష్మీపతి, శంకర్‌గౌడ్, రవీందర్, మధుగౌడ్, రామస్వామి, శివకృష్ణ, శ్రీను, సురేష్, కొండయ్య, బుగ్గస్వామి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
నాగర్‌కర్నూల్ జి. సంపత్ కుమార్ - 88865 67081
కొల్లాపూర్ వై. కురుమూర్తి - 79979 58205
అచ్చంపేట/కల్వకుర్తి యం. విజయ్ - 99630 23777

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

పి. మధుసూదన్ గౌడ్ : 90100 06785